## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం




2లో

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 8 పేజీలు




- కొత్తగూడెం లో ప్రధాన రహదారి లోఅనుమతి లేని హెూర్డింగ్స్
- 450 కె వి ట్రాన్స్ఫార్మర్ ఆయిన్ జాన్త నహీ
- ప్రచార ఆర్భాటం తోప్రజల ప్రాణాలకు ముప్పు
- చోద్యం చూస్తున్న పురపాలక, విద్యుత్ అధికారులు

# ఈ నగరానికి ఏమయింది..?

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణపరిధిలో ప్రధాన రహదారి లోఅనుమతి లేని హెూర్డింగ్స్ పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ హెూర్డింగ్ లతో..ప్రచార ఆర్భాటం తోప్రజల ప్రాణాలకు ముప్పుతో...450 కె వి ట్రాన్స్ఫార్మర్ ఆయిన్ జాన్త నహీ అన్నట్లు ఉంది.వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పురపాలక పరిధిలోని కొత్తగూడెం ఉర్దూగర్ సమీపంలో ఉన్న 450 కెవి ట్రాన్స్ఫార్మర్ ప్రజలకు ప్రమాదకరంగా మారుతోంది. ఈ ట్రాన్స్ఫార్మర్ త్రీఫేస్ కాబట్టి దాని చుట్టూ ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలి. అయితే దాని సమీపంలో హెూల్డింగ్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదానికి దారి తీసే అవకాశం కనపడుతుంది. ఈ ట్రాన్స్ఫార్మర్ జనావాస ప్రాంతంలో ఉండటంతో, రోజూ ప్రజలు ఇక్కడ పెద్ద సంఖ్యలో వెళ్లివస్తుంటారు.

2వ పేజీలో...



# పార, పలుగు పట్టి... మట్టి తవ్విన జిల్లా కలెక్టర్

టేకులపల్లి , సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న ఫారం చెరువు పనులను పరిశీలించారు.

2వ పేజీలో...

## ప్రమాదవశాత్తు హెూంగార్డు నరేష్ మృతి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి.. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.



## విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మన యొక్క సామర్థ్యం నిరూపించుకోవాలి
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు సహకరిస్తున్న మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థకు ప్రత్యేక అభినందనలు
- విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది
- ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి-20 : బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ, పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.

2లో

- ముడుపులతో మౌనం వహిస్తున్న సంబంధిత శాఖలు..?
- భయం గుప్పెట్లో పెనుబల్లి గ్రామ వాసులు

# పెట్రేగిపోతున్న పెనుబల్లి ఇసుక మాఫియా..!



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, పెనుబల్లి కేంద్రంగా ఇసుక అక్రమ రవాణా జోరు నిత్యం మూడు పూలు ఆరు కాయలుగా చెలామణి అవుతుంది. రోజురోజుకు ఇసుక తోడేలు పెనుబల్లి సమీపంలోని గోధుమవాగును, మూర్రేడు వాగును తోడేస్తూ.. రేయింబవళ్ళు ట్రాక్టర్లుతో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. అసలే వేసవి కాలంలో భూగర్బజలాలు అడుగంటి సమీపంలో చెరువు ఉన్నప్పటికీ నీటి కోసం తిప్పలు తప్పని గ్రామాలు చుట్టప్రక్కల కోకొల్లలుగా ఉన్నాయి. అందుకు కారణం ఇసుక తోడేలు విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణాను జరపటం మూలంగా భూగర్భజలాలు అడుగంటి ప్రజలకు తాగునీటి కష్టాలను తీసుకొస్తున్నారు. పాత కొత్తగూడెం ప్రాంతంలో రవాణా జోరుగా కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కిమ్మనకుండా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాలేదు గాని ముడుపులు ఇస్తే అధికారులు మౌనం వహిస్తారని ఇసుక అక్రమ రవాణా దారులు బహిర్గతం గా వెల్లడించడం గమనార్హం.

2వ పేజీలో...

సూర్య
www.suryaa.com
శుక్రవారం 21, ఫిబ్రవరి 2025

## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డిఎంహెచ్ఓ భాస్కర్నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి






విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వీకులకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రమాదవశాత్తు హొంగార్డు నరేష్ మృతి

మొదటి పేజీ తరువాయి

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో హొంగార్డుగా పని చేస్తున్న గంటా నరేష్ (37) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. రోజు మాదిరిగానే డ్యూటీకి వెళ్లేందుకు గురువారం ఉదయం నందిగామ బ్రాంచి కెనాల్లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. బైక్, దుస్తులు, చెప్పులు, సెల్ఫోన్ ఇతరత్రా వస్తువులను కాలువ కట్ట పై ఉంచి కాలువ లోకి దిగుతుండుగా... ప్రమాదవశాత్తు కాలు జారి కాలువ లో పడిపోయాడు. కాలువ నీటి ఉధృతంగా ఉండటంతో కొట్టుకుంటూ.... హైడల్ పవర్ ప్రాజెక్ట్ వరకు వెళ్లాడు. నీటి లో ఊపిరాడక మృతి చెందాడు. అక్కడ ఉన్న లాకుల వద్ద శవమై కనిపించింది. ఆటు గా వచ్చిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఘటనా స్థలం కు చేరుకుని మృతదేహం ను బయటకు తీశారు. నరేష్ మృతదేహం వద్ద భార్య కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. భార్య నాగశ్రీ ఫ్రియాతి మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడుకు భార్య కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. మృతదేహం కు స్థానిక ప్రభుత్వాసుపత్రుల్లో పోస్టుమార్టంను నిర్వహించారు. మృతదేహంను కూసుమంచి ముదిగొండ సీఐలు సంజీవ్, మురళి, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ ఏ ఆర్ ఎస్ ఐ లక్ష్మణరావు నవీన్ రవి, ఇంటిలిజెన్స్ ఎస్ఐ గౌతమ్, హొంగార్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## లక్ష్మారెడ్డి పై ఐఎన్టియుసి నేత జనక్ ప్రసాద్ అర్ధరహిత ఆరోపణలు

### బీఎంఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** బిఎంఎస్ నాయకులు కొత్తకాపు లక్ష్మా రెడ్డి పై ఐఎన్టియుసి నేత జనక్ ప్రసాద్ అర్ధరహిత ఆరోపణలు చేయడం సరికాదని బీఎమ్ఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు అన్నారు. ఎప్పటికైనా నిజాలు తెలుసుకొని ఆయన పై చేసిన నిరాధార ఆరోపణలు వెనక్కు తీసుకోవాలని సైదులు విజ్ఞప్తి చేశారు. లక్ష్మారెడ్డి సి ఎం పి ఎఫ్ బోర్డు సభ్యునిగా భాధ్యతలు తీసుకున్నపటి నుండి ఆ సంస్థ లో జరుగుతున్న అనేక అవక తవకలను వెలికి తీశారని, సింగరేణి కార్మికులు సమస్యల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరిపి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, ఆ నిధులను సీఎం పీఎఫ్కు తిరిగి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని మాత్రమే కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారని ఆయన తెలిపారు. ఎప్పటికైనా వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంగా మాట్లాడటం ఆయనకు తగదని అన్నారు.

## ఈ నగరానికి ఏమయింది..?

మొదటి పేజీ తరువాయి

సమీపంలో హాస్పిటల్ ఉండటంతో, అనేక మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు తరచుగా ఇక్కడే తిరుగుతుంటారు. హొల్డింగ్లు ట్రాన్స్ఫార్మర్కు చాలా దగ్గరగా ఉండటంతో, చిన్నపాటి గాలి, గాలిదుమ్ము వచ్చినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. హొల్డింగ్లు బోర్డులు ట్రాన్స్ఫార్మర్ మీద పడితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదం జరుగే ప్రమాదం ఉంది. నిత్యం ప్రధాన ట్రాన్స్ఫార్మర్స్ పర్యవేక్షించాల్సిన విద్యుత్తు అధికారులు నిర్లిప్తంగా వ్యవహారిచడంపైప్రజలు పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

కొత్తగూడెం పట్టణంలో కార్తికేయ హాస్పిటల్, వరుణ్ ఆర్థకపెడిక్ హాస్పిటల్ నిర్వాహకులు పురపాలక అనుమతి లేకుండా హొర్డింగ్స్ ఏర్పాట్లు చేయడం పై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పొట్టకూటి కోసంరోడ్డు పై తోపుడు బండ్ల వ్యాపారం చేసేవారి నుండి ముక్కు పిండి పన్ను వసూళ్లు చేసే మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్న పట్టించుకొకపోవడం గమనార్హం. ఇప్పటి కయినా పురపాలక అధికారులు మేల్కొని సదురు హొర్డింగ్స్ ఏర్పాటు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు తమ వ్యాపార ప్రకటనల కోసం ఇంకో రెండు హొల్డింగ్లకు మెజర్మెంట్ తీసుకుని మొత్తం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ హొల్డింగ్లు పెట్టాలని చూస్తున్నారు. అయితే, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ హొల్డింగ్లు ఏర్పాటుచేయడంపై వెంటనే స్పందించి, పట్టణంలో ఈ విధంగా ఏర్పాటు చేసిన హొల్డింగ్లు బోర్డులు తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులను తక్షణమే స్పందించి హొల్డింగ్లను ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుండి తొలగించాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణనష్టం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెట్రేగిపోతున్న పెనుబల్లి ఇసుక మాఫియా..!

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా తెల్లవారుజామున రెండు గంటల నుంచి 6 గంటల వరకు.. రాత్రి వేళల్లో 12 గంటల నుంచి రెండు గంటల వరకూ విచ్చలవిడిగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వేలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం అధికారికంగా ఇసుక రీచ్లు ఏర్పాటుచేసి వినియోగదారుడు కావలిసిన ఇసుకను రవాణా చేస్తున్నప్పటికీ వీటన్నిటిని లెక్కచేయకుండా కొందరు బడాబాబులు వారి వద్దనున్న ట్రాక్టర్లను లీజుల కిచ్చి ఇసుక అక్రమ రవాణాకు తోడ్పాటునందిస్తునట్లు తెలుస్తోంది. ఈ విషయం పై రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు కన్నెర్ర చేస్తే తప్ప ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నెలకొంది. ఇకనైనా అధికారులు మొద్దునిద్ర వీడి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, అక్రమ రవాణాకు వినియోగిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనపరచుకుని భారీ జరిమానాలు విధించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాత్రివేళల్లో ట్రాక్టర్ డ్రైవర్లు అతిగా మద్యం సేవించి ఇసుక లోడుతో ట్రాక్టర్ ను విచ్చలవిడిగా నడుపుతూ సమీప పల్లె జనానికి నిద్రపట్టకుండా చేయడమే కాకుండా వేసవి కాలంలో కొందరు ఆరుబయట నిద్రిస్తున్న వారు, ట్రాక్టర్ ల శబ్దాలతో పాటు అతి వేగంగా వస్తున్నా ట్రాక్టర్ల మూలంగా ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుదేమోనని భయపడుతున్నారు. ఈ విషయంపై అధికారులు, తీవ్రమైన చర్యలు తీసుకోవాలని పల్లెజనం వేడుకుంటున్నారు.

## పార, పలుగు పట్టి... మట్టి తవ్విన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులుగా పనిచేస్తున్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు వసతి కల్పిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ పలుగు పారా పట్టి మట్టిని తవ్వికూలీలలో ఉత్సాహన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, పనిచేసే ప్రాంతం లో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోయగూడెంలో రైతు పకీర్ కు చెందిన పొలంలో ఆగస్టు నెలలో నాటి సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మునగ కాయలతో పాటు ఆకు ను కూడా పొడిచేసి అమ్మవచ్చని, రైతులు లాభదాయకమైన మునగ పంట పండించి ఆర్థికా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం చింతలంక గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని, వేసవిలో ఎండ ప్రభావం వల్ల మొక్కలు చనిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పొయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన మట్టి కట్టల పనిని పరిశీలించి తగు సూచనలు చేశారు.

# ఘనంగా ఇల్లందు సింగరేణి పాఠశాల 49 వార్షికోత్సవ వేడుకలు







### ముఖ్యఅతిథిగా హాజరైన ఏరియా జిఎం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల 49వ వార్షికోత్సవాన్ని పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు గా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య, సేవ అధ్యక్షురాలు వి.రమ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు అనేక సహపార్య అంశాలలో కూడా మన జిల్లా, రాష్ట్రంలోనే కాక, జాతీయస్థాయిలోకి కూడా వెళ్లడం గర్వ నియయమని కొనియాడారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్.సి.సి, క్రీడల్లో, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని చెప్పారు. ఇలా ముందంజలో ఉన్న ఈ పాఠశాలలకు రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే విద్యార్థి విద్యార్థులను ప్రశంసిస్తూ మీరు కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో పాఠశాల విద్యార్థులు చూపించిన ప్రతిభ పాటాలను చూస్తుంటే నాకు నా బాల్యం గుర్తుకొస్తుందని, సింగరేణి పాఠశాలను అభినందించారు. తదుపరి వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ప్రశంసించారు. వారికి సేవ అధ్యక్షురాలు వి.రమ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందింప చేసే సాంస్కృతిక కార్యక్రమాలు వార్షికోత్సవానికి హాజరైన అందరి హృదయాలను రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో డి.జి.యం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మరియు పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ డివై పీఎం సునీల్, ప్రధాన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయలరాలు విష్ణు ప్రియ, ధనలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల అధ్యాపకునికి డాక్టరేట్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న దావా వేణుకు డాక్టరేట్ వచ్చింది. ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ సిబ్బందితో కలిసి గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే అహర్నిశలు పాటుపడాలని, అదే సమయంలో ఒక యువకుడు ఆరు నెలల వ్యవధిలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచి కామర్స్ విభాగంలో డాక్టరేట్ పట్ట తీసుకోవటం మండలానికే గర్వకారణం అన్నారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన దావా వెంకట రామయ్య,రమణ వ్యవసాయం చేస్తూ కుమారున్ని కష్టపడి చదివించారు. వారి కష్టానికి ప్రతిఫలంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతోపాటు డాక్టరేట్ పొందారు. దావా వేణు పదవ తరగతి వరకు సొంత గ్రామం రాజాపురం గ్రామంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ విద్యాలయంలో విద్యనభ్యసించారు. సత్తుపల్లి కాకతీయ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ ఎంట్రెన్స్ రాసి స్టేట్ ఆరో ర్యాంకు సాధించి పీజీ పూర్తి చేసుకుని జాతీయ స్థాయిలో ఫెలోషిప్ (జెఆర్ఎఫ్) ను సాధించి అక్కడే పీహెచ్డీ పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా పొందారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి రైతు కుటుంబం నుంచి వచ్చిన దావా వేణు ఆదర్శం అన్నారు. అనంతరం వేణు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ ఎంతో కష్టపడి చదివించారని వారి కష్టానికి ప్రతిఫలంగా ప్రభుత్వ ఉద్యోగాలు, డాక్టరేట్ సాధించానని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకువస్తూ, నిరుపేద విద్యార్థులకు శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఆయనను ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అధ్యాపక బృందం, కళాశాల అధ్యాపక బృందం, గ్రామ ప్రజలు, పలువురు అభినందించారు.

# నిరుద్యోగ గిరిజన యువత స్వశక్తితో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలంఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)-** నిరుద్యోగ గిరిజన యువతి,యువకులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని ఆర్థికంగా వెసులుబాటుతో జీవనోపాది కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఆళ్లపల్లి మండలం శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు సబ్సిడీ కింద మంజూరైన చెక్కును అందించి ఇటుకలు తయారు చేసే విధానాన్ని, ఇటుకల కొరకు వాడే యాష్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వస్శక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. గిరిజన యువకులు నలుగురు రూ15 లక్షల సబ్సిడీతో రూ 25 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ ను సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పు



గాని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషకర మన్నారు. ఇటుకల తయారీ కోసం, సిమెంటు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల ఇటుకలు తయారుచేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలన్నారు. శ్రీ ధనలక్ష్మి ఫయాశ్ బ్రిక్స్ యూనిట్ యూనిట్ నెలకొల్పుటకు రూ 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా రూ 15 లక్షలు సబ్సిడీ లభించిందని, రూ 2.5 లక్షలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ తో యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నామని, రూ 7.5 లక్షలు బ్యాంకు రుణము లభించిందని గిరిజన యువతి,యువకులు పిఓకి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ధనలక్ష్మి బ్రిక్స్ యూనిట్ సభ్యురాలు శ్రీమతి సుశీల, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఏ.సీ.బి అధికారులకు చిక్కిన ఏవో



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-** అశ్వాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి సంతన్ కుమార్ ఒక రైతు వద్ద నుండి రూ 30 వేలు లంచం తీసుకుంటుండుగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలో ఓ రైతు తన పత్తిని అమ్ముకునేందుకు కూపన్ కోసం ఏవో సాయి సంతన్ కుమార్ను ఆశ్రయించగా ఆ రైతు నుండి రూ 30వేలు డిమాండ్ చేశాడని, ఈ విషయమే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. స్పందించిన అధికారులు చాకచక్య వ్యవహరించడంతో ఎసిబి అధికారులకు పట్టుపడ్డాడు.

# జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా తోటమల్ల

### జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్... అశోద భాస్కర్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా తోటమల్ల రమణమూర్తి ని నియమించినట్లు జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ వెల్లడించారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని మాల మహానాడు కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశోద భాస్కర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులుగా చర్ల మండలానికి చెందిన తోటమల్ల రమణమూర్తిని నియమించినట్లు తెలిపారు.జిల్లాలో సంఘం బలోపేతం కోసం నూతన అధ్యక్షుని నియామకం చేపట్టినట్టు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై దశల వారి ఆందోళనలు చేపట్టడం కోసం భవిష్యత్తులో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు సంఘాన్ని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేసే దానిలో భాగంగా జిల్లావ్యాప్తంగా పర్యటించి మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, జిల్లా కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దుచేసి, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ సూచనలతో సంస్థాగత నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలని అప్పగించిన జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కారంపూడి సాల్మన్, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు సెనగ ప్రభాకర్, జీవి రత్నం, జెట్టి మోహన్, దాసరి అశోక్, కేండెం రాము, గండూరి సంజీవరావు, తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ, పల్లంటి హరీష్, నిట్ట అబ్బులు, రుంజా సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# రెక్కల రామక్క జాతరలో గిరిజన ఎమ్మెల్యేలు



**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గత రెండు రోజులుగా జరుగుతున్న కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క జాతరలో ఆదివాసి ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్ల వెంకటరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలను పట్టించుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గిరిజనులు సుభిక్షంగా ఉంటారన్నారు. ప్రతి ఏటా రెక్కల రామక్క జాతరను జరుపుతున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

# జార్జ్ హరికి నివాళులర్పించిన మడత దంపతులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల మృతి చెందిన ప్రముఖ కూరగాయల వ్యాపారి జార్జ్ భాస్కర్ కుమారుడైన జార్జ్ హరి పెద్ద ఖర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమవెంకట్ గౌడ్ మాట్లాడుతూ హరి ఎప్పుడు ఆనందంగా, చురుకుగా ఉండేవాడని పేర్కొంటూ తల్లిదండ్రులను ఓదార్చారు. వారి కుటుంబానికి మా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని మడత దంపతులు పేర్కొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి కల్యాణ మహోత్సవనికి డి.ఎస్.పి ఆహ్వానించిన ఆలయ కమిటీ



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు శివాలయంలో ఈనెల 26వ తేదీన జరగబోయే మహాశివరాత్రి సందర్భంగా శ్రీ శ్రీ నీలకంట స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి డిఎస్పి వంగ రవీందర్ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి వెంకటేశ్వరరావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాతూరి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఏసిపి దాడులు జరిగిన ఆగని అవినీతి మరోఅధికారి?

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల పరిధిలో రెండుసార్లు అవినీతిని నిరోధ క శాఖ అధికారులు దాడులు నిర్వహించి ఇద్దరు అధికారులకు వేటు తప్పులేదు. ఈ విషయం అధికారుల కళ్ళకు కట్టవచ్చినట్లు అనిపించినప్పటికీ మరో శాఖ అధికారి నిర్భయంగా అవినీతికి పాల్పడుతూ, ఒకరు,ఇద్దరు వ్యక్తులను మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ లక్షల రూపాయలు అమాయక ప్రజలు నుండి వసూలు చేస్తున్నారు. ఆ అధికారి పద్ధతి మార్చుకోకపోతే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వక తప్పదని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

## పార్టీకి ద్రోహం చేస్తే చర్యలు తీసుకుంటా..

### నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక నాయకుడు పని చేయాలని పార్టీకి ద్రోహం చేస్తే చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ అధ్యక్షతన ఎమ్మెల్యే కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులందరూ పార్టీ ప్రోటోకాల్ ను పాటించాలని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పనిచేయాలని, పార్టీకి ద్రోహం చేసే ఏ నాయకుడినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక కార్యకర్త మండల నాయకుడిని గౌరవించాలన్నారు. రాబోవు ఎన్నికల దృశ్య లోకల్ నాయకుల ఆదేశాలతో పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. మండలంలో ఉన్న ప్రతి ఒక నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు

**దమ్మపేట,సూర్య(మేజర్న్యూస్)–** స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో వివిధ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈనెల 9 వ తారీఖున ఖమ్మం లో జరిగిన పరీక్షలలో 9 మంది పాల్గొనగా వీరిలో ఇద్దరు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. వీరిలో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ (ఎన్ జికేఓ ) పరీక్ష నందు 7 వ తరగతి అడపా సాన్విక మరియు 9 వ తరగతి వై కౌశిక్ వర్మ (ఎస్ఎస్ఓ)లో స్టేట్ ర్యాంకులు సాధించారు. దీనిపై హర్షం వ్యక్తం చేసిన పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సాజు సెబాస్టియన్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు, అధ్యాపకుల కృషివల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తారని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మోమెంటో, సర్టిఫికెట్లు కూడా అందించారు.







# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పరిశ్రమల యూనిట్ సభ్యులు ఐకమత్యంతో ఉండాలి

### సిఐఓటి డైరెక్టర్ ఉదయ్ కుమార్



**భద్రాచలంఐటిడిఎ, సూర్య(మేజర్ న్యూస్)–** సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు లాభనష్టాలను, బలాలు బలహీనతలు బేరీజు వేసుకొని అందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి పరిశ్రమలు నడిపిస్తే లాభాల బాటలో నడుస్తాయని సిఐఓటి డైరెక్టర్ ఉదయ్ కుమార్ ఎంఎస్ఎంఈ యూనిట్ సభ్యులకు సూచించారు. గురువారం వైటీసీలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు సక్రమంగా నడవాలంటే తప్పనిసరిగా యూనిట్ సభ్యులందరూ బాధ్యతగా తమకు సంబంధించిన పనులు సక్రమంగా నిర్వహిస్తే ప్రతి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తుందని, సభ్యులు ముఖ్యంగా తయారు చేసే వస్తువులు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి అందరితో పరిచయాలు పెంచుకోవాలన్నారు. ముడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేయాలన్నారు. పరిశ్రమలు పెట్టుకున్నా యూనిట్ సభ్యులు అందరూ ఒక దగ్గర ఉండకుండా మార్కెటింగ్ సౌకర్యం కొరకు కొందరు, ముడి సరుకులు కొనుగోలు కొరకు కొందరు, గ్రామాలలో పరిచయాలు పెంచుకోవడానికి కొందరు రికార్డులు మెయింటైన్ చేయడానికి కొందరు తలా ఒక పనులు పంచుకోవాలన్నారు. యూనిట్ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఖర్చుల వివరాలు లాభనష్టాల వివరాలు చర్చించుకోవాలన్నారు. ఈ మూడు రోజుల శిక్షణలో మార్కెటింగ్, క్రియేటివిటీ, మీలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలు నడిపించుకుంటే ప్రతి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, సి ఐ ఓ టి శిక్షకుడు విజయ్ కుమార్, భవిత సెల్ సిబ్బంది మణి కుమారి, సమ్మయ్య, దినేష్ 25 యూనిట్ కి సంబంధించిన 30 మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భిన్న రుచుల సమ్మేళనంతో "టేస్టీ ఫుడ్ ఫెస్టివల్



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో మహిళా సాధికారిత, భాగ్య, ఎన్ఎస్ఎస్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు టేస్టీ ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణలోని సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శించిన వంటకాలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ వంటకాలైన పులిహోరా, రాగిజావ, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, మరియు సేమ్యా డబల్ కా మీటా, ఫ్రూట్ సలాడ్, క్యారెట్ హల్వా,వంటి వివిధ రకాల వంటకాలు దాదాపు 40 కి పైగా రకాలను తయారు చేసి ప్రదర్శించి వాటిని విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఒక్కొక్క ఐటమ్ రూ 10 ల నుండి రూ 15, 20 లకు అమ్మడం జరిగింది. దీనిని నగదు రహిత లావాదేవీల కోసమని కామర్స్ విభాగం వారు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడతాయన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జె మాధవి మాట్లాడుతూ.. కళాశాలలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం వలన విద్యార్థులు వివిధ సంస్కృతులను అనుభవించడానికి, అభినందించడానికి వీలు కల్పించడం,వంట నైపుణ్యాలు, జట్టుకృషిని నేర్చుకోవడానికి ప్రోత్సహించడం, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో సమాజ భావాన్ని పెంపొందించడం, విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వర రావు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ కొండలరావు, డాక్టర్ టి అరుణ కుమారి, డి రమేష్ విజయప్రసాద్, డాక్టర్ శెట్టి స్వరూపరాణి, కోటగిరి రాంబాబు, పొట్ల పువ్వు శ్రీనివాసరావు, విమల, దీపిక, మాధవి, కరీమా, కావ్య, పర్వీన్, హారిక, లీల, సౌమ్య, బాబ్జి, రమేష్, ధర్మారావు, శ్రీను, భాను, పవన్, విద్యార్థిని, విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# క్షణికావేశంలో భార్యపై భర్త దాడి భార్య మృతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి20)మండలం వంట విషయమై భార్యభర్తల మధ్య గొడవ జరిగి క్షణికావేశంలో భర్త భార్యపై దాడి చేయటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సింగరేణి (కారేపల్లి)మండలం జ్యోతాతండాలో గురువారం చోటుచేసు కుంది. దీనికి సంబంధించి పోలీసులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి.మధ్యప్రదేశ్ రాష్ట్రం ధోదూరి కి చెందిన భార్యభర్తలు పింకీ మరావి(30)కమలేష్ మరావి లు మిర్చి కూలీ పనులకు వలస వచ్చి జ్యోతాతండా సమీపంలో గుడారాలు వేసుకోని ఉంటున్నారు.గురువారం ఉదయం వంట చేసుకునే విషయమై భార్యభర్తల మధ్య గొడవ జరిగింది.క్షణికావేశంలో భర్త కమలేష్ మరావి తన భార్య పింకి మరావి కడుపులో తన్నటంతో గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. ఈవిషయమై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.రాజారాం వివరించారు. నిందితుడుని అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం/వైరా : సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలం జింకలగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, వైరా వాసవి కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష మృత భాష కారాదు

## - విశ్వశాంతిలో మాతృభాషా దినోత్సవం

## -మాతృభాష పట్ల అవగాహన కార్యక్రమాలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఒక భాషను చదవటం ,రాయటం, మాట్లాడటం మరచిపోతే కాలక్రమేణా అది మృత భాషగా మారుతుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం( ఫిబ్రవరి 21) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయం లో గత రెండు రోజులుగా విద్యార్థులకు మాతృభాష పట్ల అవగాహన కొరకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. 100 వేమన పద్యాలను చూడకుండా అనర్గళంగా అప్పగించిన 25 మంది విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ బెంగాల్లో మాతృభాష అమలు కోసం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన బెంగాలీ విద్యార్థుల త్యాగాలకు నివాళిగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ



మాతృభాష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్కో పిలుపు మేరకు 1999 నుంచి ప్రపంచవ్యాప్తంగా 188 దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో సుమారు 7000 భాషలు ఉండగా వాటిలో 2400 భాషలు అంతరించిపోవడం జరిగిందన్నారు. మాతృభాష చదవటం ,రాయటం, మాట్లాడటం తగ్గడం వలనే ఈ దుస్థితి కలిగినట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాల దృశ్య ఆంగ్లము తదితర పర భాషలు నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాషను మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శైలజ, రమణమూర్తి, మణి , రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ స్థలంలో కట్టడాలు చేసిన వారిపై పోలీసులకు పిర్యాదు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి20) మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ భవ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టడాలు చేసిన వారిపై బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఈదయ్య తహసీల్దార్, కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. బీసీ బాలుర హాస్టల్ 2023 జూల్కై మాసంలో జిల్లా కలెక్టర్ కారేపల్లిలోని ప్రభుత్వం భూమి సర్వే నెం. 38లో 17గుంటల ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్ నిర్మాణానికి రూ.3కోట్లు నిధులు సైతం మంజురైనాయి. ఈక్రమంలో ఇటీవల ఒక సామాజిక వర్గం వారు గద్దెలు నిర్మించారు. దీనిపై గ్రామస్తులు పిర్యాదు చేయటంతో హాస్టల్ స్థలాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారి ఈదయ్య సందర్శించారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణం కు నిధులు మంజూరైనాయని, ప్రభుత్వం నుండి వర్క్ అర్డర్ వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. దీనికి సంబంధించి పత్రాలను ఆయన విలేకరులకు చూపారు.

# కాంగ్రెస్ పార్టీలో యువకుల పాత్ర కీలకం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరానికి సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అధికార పత్రాన్ని తీసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగాలంటే ప్రజలతో మమేకం అవుతూ వారి అవసరాలను తీర్చుకుంటూ పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి గురించి శిక్షణ శిబిరంలో తెలుసుకోవడం జరిగిందన్నారు. మూడు రోజుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, నేషనల్ ఇన్చార్జులు, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు,మంత్రి పొన్నం ప్రభాకర్, సి. డబ్ల్యూ.సి ప్రత్యేక ఆహ్వానితులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చందర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సూచనలను తప్పకుండా సత్తుపల్లి నియోజకవర్గంలో అమలు చేసి ప్రజలతో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట దయానంద్ రాగమయి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ ప్రోత్సహిస్తూ సత్తుపల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తిని మంచి వ్యక్తిగా మార్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవ ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



గత నెల 21వ తారీకు రాత్రి 2 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని రెండవ పట్టణ పోలీసులు గుర్తుతెలియని 25 సంవత్సరాల మతిస్థిమితం లేని యువకుడు టూ టౌన్ పోలీస్ పరిధిలో ఇళ్ళ మీద దాడులు చేస్తుండగా ప్రజలు డయల్ 100 కు కాల్ చేయగా స్పందించిన టూ టౌన్ పోలీస్ వారు సదరు మతి స్థిమితంలేని యువకుడిని టూ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకొని అతడిని ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్ లో అప్పగించడం జరిగినది అన్నం ఫౌండేషన్ లో ఆ యువకుడికి సపర్యలు ఆహారం వైద్య సేవలు అందించగా కోలుకొని నా పేరు ముఖేష్ కుమార్ తండ్రి పేరు చట్టు దాస్ అని తనకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని,మాది బీహార్ రాష్ట్రంలోని ముజఫర్పూర్ జిల్లా లతావర బృందావన విలేజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూరా బిందువార గ్రామం అని తెలియపర్చాడు.

ఇంటర్నెట్ ద్వారా ఈ పోలీస్ స్టేషన్ కి సమాచార ఇవ్వగా అక్కడి స్పందించిన పోలీసు వారు ముఖేష్ కుమార్ కుటుంబ సభ్యులకుసమాచారం ఇవ్వగా తండ్రి చెట్టు దాస్ , మరొక కుమారుడు వాట్సాప్ వీడియో కాల్ ద్వారా ముఖేష్ కుమార్ ని గుర్తించి మా కుమారుడేనని బీహార్ నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి చేరుకోగా తగిన ఆధార్ కార్డులను పరిశీలించి ఖమ్మం డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి కె.వి చంద్రశేఖర రావు సమక్షంలో ముఖేష్ కుమార్ ను తండ్రి షర్టు దాస్ కి సోదరుడికి అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా తండ్రి మాట్లాడుతూ మా కుమారుడు గత రెండు నెలలుగా మతిస్థిమితం కోల్పోయి ఎటో వెళ్లిపోయినాడు మా కుమారుడు ముఖేష్ కుమార్ కి పెళ్లి ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు తల్లిదండ్రులు అతడి భార్య పిల్లలు ఎంతో దుఃఖముతో ఉండగా మేము ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు అని మా కుమారుడిని చేరదీసి బాగు చేసి మాకు అప్పగించి నందుకు అన్నం ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయ సేవా సదన్ జడ్జి కె.వి చంద్రశేఖర రావు మాట్లాడుతూ అన్నం ఫౌండేషన్ సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన





**పాలేరు/ఖమ్మం : సూర్య మేజర్ న్యూస్.....**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో బోడపట్ల నర్సయ్య గౌడ్ కుమార్తె వివాహం ఈ నెల 21న కాగా ముందస్తుగా వారి ఇంటి వద్ద నూతన వధువును ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా ఖమ్మం నగరం ఏడవ డివిజన్ టేకులపల్లిలో పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.

# రేలకాయలపల్లి ఏకలవ్య గిరిజన మోడల్ పాఠశాలలో సమస్యలు వర్ణనాతీతం .. భూక్య వీరభద్రం

**–సమస్యల వలయంలో పేద గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాల..**

**–కనీస సౌకర్యాలు కల్పించని కేంద్ర ప్రభుత్వం...**

**–ఇప్పటికీ మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతున్న గిరిజన బిడ్డలు...**

**–ఆట స్థలం లేదు క్రీడా సామాగ్రి అందలేదు...**

**–ఇప్పటికైనా అధికారులు స్పందించి,అడవి ప్రాంతంలోని గిరిజన ఏకలవ్య మోడల్ స్కూల్లో అనేక సమస్యలు పరిష్కరించాలి.ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి20)మండల కేంద్రంలోని రేలకాయలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గిరిజన ఏకలవ్య మోడల్ పాటశాలలోని సమస్యలతో సతమతం అవుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏకలవ్య పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. కనీసం పాఠశాల నిర్మాణం 15 ఎకరాల పరిధిలో జరగాల్సింది 9 ఎకరాల్లో మంజూరు చేసి కనీసం విద్యార్థులకు ముఖ్యమైన ఆట స్థలం లేకపోవడంతో ఏకలవ్య మోడల్ పాటశాల ముఖ్య ఉద్దేశం నిరుపయోగంగా ఉందని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గిరిజన విద్య కోసం ఏకలవ్య విద్య అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పి కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తగిన స్థాయిలో పాఠ్యపుస్తకాలు, ఆట వస్తువులు, బాలికలకు కనీస సౌకర్యాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన తెలిపారు.53 మంది ఉపాధ్యాయులకు, సిబ్బందికి,ఉన్న వారందరికీ గృహ నిర్మాణం చేపట్టలేకపోయిందని,మారుమూల గ్రామం రేలకాయల పల్లి ఉన్న అత్యవసర వైద్యం నిమిత్తం ఎటు పోవాలన్న సౌకర్యం లేదని వెంటనే ఒక వైద్యుల్నితో పాటు అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సంవత్సరానికి రెండుసార్లు బట్టలు ఇవ్వాల్సి ంది,ఇప్పటికి ఇవ్వలేదని,ఇచ్చిన షూస్ నాసిరకంగా ఉన్నాయని,కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకూ నాసిరకం వస్తువులు సరఫరా చేస్తుందని ఆయన తెలిపారు. తిండి ఆహారాలు సరఫరా చేయటంలో కూడా నాణ్యత లేదని తమ పరిశ్రమలో తేలిందని ఆయన తెలిపారు.ఆట స్థలంతో పాటు ఆట సామాగ్రి,నాణ్యమైన విద్య అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మోడల్ పాఠశాల చాలా రూములలో ఫ్యాన్లు లైట్లు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని తాము స్వయంగా పరిశీలించామని తెలిపారు.విద్యార్థులతో కలిసి వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రధానోపాజయుడు తన్నీరు నాగేశ్వరా వుతో తమ దృష్టికి వచ్చిన సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి మీ వంతుగా కృషి చేయాలని కోరారు.ఏకలవ్య మోడల్ స్కూల్ సమస్యలపై ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ సంబంధించిన అధికారులు జిల్లా కలెక్టర్ సందర్శించి ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చాలా చూపాలని ఆయన కోరారు.లేని పక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి ఆందోళన పోరాటాలు చేసుకొని హెచ్చరించారు. పర్యటనల పాల్గొన తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్,ధరావత్ వినోద్ నాయక్,రణ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్స్ ఫోరం ప్రారంభోత్సవం

**–ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్(IETE)**

**సత్తుపల్లి మేజర్ సూర్యా న్యూస్:**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ పై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసిఈ)మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు స్టూడెంట్స్ ఫోరం ప్రారంభోత్సవం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులతో పాటు మన కళాశాల కూడా 59దవ కళాశాలగా సభ్యత్వ నమోదు అయిందని ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పాముల.శేఖర్ బాబు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ లో సభ్యత్వం నమోదు తమ కళాశాలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు సభ్యత్వ నమోదు చేసుకోవడం హర్షించదగ్గ విషయంగా అభివర్ణించారు. అంతేకాకుండా దీనిని ఉపయోగించుకొని విద్యార్థినీ ,విద్యార్థులు సాంకేతిక విషయాలపై మంచి పట్టు సాధించి వారి యొక్క కెరియర్ పురోభివృద్ధికి ఉపయోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ అనేది భారతదేశంలోని ప్రముఖ గుర్తింపు పొందిన ప్రొఫెషనల్ సొసైటీ, ఇది ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ యొక్క సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి అంకితం చేయబడిందని ఇది 1953లో స్థాపించబడిందని.భారతదేశం అంతటా సాంకేతిక సమావేశాలు, సమావేశాలు, సింపోజియం మరియు ప్రదర్శనలను నిర్వహిస్తుందని మరియు స్పాన్సర్ చేస్తుందని, సాంకేతిక మరియు పరిశోధన జర్నల్స్ను ప్రచురిస్తుందని మరియు దాని సభ్యులకు



నిరంతర విద్య మరియు కెరీర్ పురోగతి అవకాశాలను అందిస్తుందని ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లేదా అనుబంధ విషయాలలో నిమగ్నమైన గుర్తింపు పొందిన సంస్థ, సంఘం లేదా ఇంజనీరింగ్ విద్యార్థి/అప్రెంటిస్/సహాయకుడిగా ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఈ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ లో విద్యార్థినీ,విద్యార్థులతో పాటు మన కళాశాల కూడా 59దవ కళాశాలగా సభ్యత్వ నమోదు చేసుకున్నందుకు కృతజ్ఞతలు/ అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ)డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు విద్యార్థినీ,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## హెచ్ సి పి. శ్రీనివాసరావు ఏఎస్ఐగా పదోన్నతి

**– అభినందించిన సిపి సునీల్ దత్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



విఎం బంజర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పొట్ల పూల శ్రీనివాసరావు ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భ ంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఏఎస్ఐ శ్రీనివాస్ రావు ని అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రస్తుతం శ్రీనివాసరావు వేంసూరు మండలంలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. పదోన్నతి అనం తరం స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ గా విధులను నిర్వహించనున్నారు. వియ్యం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో నిస్వార్థంగా, నిజాయితీగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ఆయన సేవలకు పెనుబల్లి మండల ప్రజలకు సుపరిచితులు. ఏఎస్ఐగా పదోన్నతి పొందడం పట్ల వివిధ రాజకీయ పార్టీల నేతలు, పలువురు మండల ప్రముఖులు, వి య్యం బంజర పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే రాగామయి దయానంద్‌లకు కృతజ్ఞతలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం ఎరుగట్ల, రామ చంద్రపురం గ్రామ పం చాయతీలో సత్తు పల్లి నియో జకవర్గ శాసన సభ్యులు డా" మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా"మట్టా దయానంద్ చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా లబ్ధిదారుల ఇంటి వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యులు డా"మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా"మట్టా దయానంద్ లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుగట్ల, రామచంద్రపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానియేలు కుటుంబాన్ని పరామర్శించిన ఏం ఎల్ ఏ రాందాస్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



పెద్దగోపతి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తడికమల్ల.దానియేలు కుమారుడు రవి ఇటీవల ప్రమాద వ శాత్తు కాలువలో పడి మృతి చెందిన విషయం విదితమే.విషయం తెలుసుకున్న వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోతు.రాందాస్ నాయక్ గురువారం జరిగిన రవి దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.అన్నివిదాలుగా అండగా ఉంటానని మాజీ సర్పంచ్ దానియేలు ను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల్ల.దుర్గ ప్రసాద్,ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల. వీరభద్రం, వడ్డే.నారాయణ, సూరంపల్లి.రామారావు, తాత.సుధాకర్, కోసూరి.శ్రీను,రాయల.పుల్లయ్య,చింతనిప్పు నరసింహారావు,గుండ్ల.కోటేశ్వరరావు,ఎస్కే.మస్తాన్,చెన్నారావు,జిల్లా.మహేష్,శంకర్ పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్యను నివారించాలి

## -కొమరారం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా





**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
కరెంటు కోత లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ నిరంతరం అందించాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ ఆధ్వర్యంలో గురువారం కొమరారం పోలారంకు సంబంధించిన విద్యుత్ సబ్స్టేషన్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ధర్నాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు ఇల్లందు మండల నాయకులు వజ్జ వీరభద్రం అధ్యక్షత వహించగ ఏ ఎల్ యు కే ఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకుడు అజ్మీరా బిచ్చ, శ్రీరామ్,కోటన్న, జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్లు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ నిరంతరం అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్తు ని ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేడు కరెంటు కోత లో వోల్టేజి సమస్యలతో రైతాంగం సతమతమవుతున్నారని, లో వోల్టేజ్ సమస్య మూలాన ఎన్నో మోటర్లు కాలిపోవడం జరుగుతుందని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. కోతమూలాన కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులలో రైతాంగం మోటార్ల వద్దని రేయి పగులు అనేది లేకుండా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకొని తమ రక్తాన్ని చెమటగా చేసి పంటలు పండిస్తున్న రైతన్న ఎన్నో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును ఇస్తున్నదనీ రైతులకు మాత్రం వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రి ఫేస్ విద్యుత్ నిరంతరం ఇచ్చే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందనీ విమర్శించారు.ఇప్పటికైనా రైతుల పడుతున్నటువంటి ఇబ్బందులను కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వని ఎడల జిల్లా స్థాయి ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు,బుర్ర లక్ష్మయ్య, ఇస్లావత్ కోటేష్, ధరావత్ దేవా,కోరం ముత్తక్కపి వై ఎల్ మండల అధ్యక్షులు అజ్మీర ప్రభాకర్, ప్రాంతీయ కమిటీ గ్రామ కమిటీ నాయకులు చందావత్ బాలు, గడ్డం రవి, కోడి కృష్ణ, భూక్య పాషా, కుంజ సమ్మన్న, తనకం సత్యం,గుగ్గులోత్ బద్రు, కాంపాటి జగ్గులు, కాంపాటి ఎల్లెందర్,భయ్యా వెంకన్న, అజ్మీరా పవన్, కాంపాటి సందీప్,అజ్మీర రాంజీ, పల్లె రాములు, గూగులోతు వినోద్, ధరావత్ హరిలాల్,జాటోత్ బిక్క,మోడం రాంబాబు,తేలే లక్ష్మయ్య, వల్లోజు చంద్రశేఖర్, పి వై ఎల్ మండల నాయకులు బండి నారాయణ,మోడం సంపత్, ఇర్ప రామ చుక్కయ్య, ఈసాల బాబు,బానోతు వీరన్న,భూక్య కిషన్,బొల్లె మహేందర్,జరపల బాబురావు,అజ్మీరా పెద్ద సక్రం, బానోత్ జగ్గు, బొల్లం రామలింగం, రాసాల విక్రం, బొల్లం శ్రీను,అజ్మీర సక్రాం, మూడు మంజీలాల్, వాంకుడోత్ హరిలాల్, బాదావత్ లచ్చిరాం, భూక్య చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి దయ్యాల నాగేశ్వర్‌కు సీపీఎం ఘన నివాళి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**
సీపీఎం పార్టీ ఇల్లందు మాజీ పట్టణ కార్యదర్శిగా పూర్వ డివిజన్ నేత గా అనేక ఉద్యమాలు చేసిన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ దయ్యాల నాగేశ్వర్ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి సిపిఎం పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.స్థానిక ఏలూరి భవన్ లో జరిగిన సభలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ అమరజీవి దయ్యాల నాగేశ్వర్ ఇల్లందు విద్యార్థి దశ నుంచే సీపీఎం పార్టీ కి ఆకర్షుతుడై విద్యార్థి,యువజన, కార్మిక రంగాల లో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన తో అనేక ఉద్యమాలు చేశారని, ఆయన కు నివాళులు అర్పించడమంటే ఆయన పట్టిన ఎర్రజెండా ముందుకు నడపాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, కామ నాగరాజు, సత్యనారాయణ కోరి,చుక్క చందర్, భద్రు, రమ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**-నేడే సీపీఎం పార్టీ ఆఫీసులో ఉచిత కంటి పరీక్షలు**

సీపీఎం పార్టీ ఆఫీసులో శరత్ మాక్స్ విజన్ వారి సౌజన్యం తో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ నెల మూడో శుక్రవారం ఇల్లందు సీపీఎం ఆఫీసులో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఉంటుందండని అన్నివర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం ఉంటుందని ఆయన తెలిపారు.

# అక్రమార్కుల గుండెల్లో అనీశా

## - బెంబేలెత్తిపోతున్న ప్రభుత్వాధికారులు, - కొద్దిరోజుల వ్యవధిలోనే నలుగురిని పట్టుకున్న అనిశా




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొందరు ప్రభుత్వాదికారుల్లో అవినీతి నిరోధక శాఖ పేరు వింటేనే గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రతి నెల ప్రభుత్వం నుండి జీతాలు రూపంలో పొందుతున్న లక్షలాది రూపాయలు చాలక అడ్డదారులు తొక్కి అదనపు సంపాదనకు అలవాటు పడ్డారు .ప్రజలు తమ న్యాయమైన సమస్యలకోసం వెలితే ఎదో ఒక కొరివి పెట్టి డబ్బు లాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్య ంలో కొందరు సాహసించి అనిశా ను సంప్రదించడం మూలంగా వారి అవినీతి బయటపడుతున్నది. జిల్లాలో కొద్ది రోజుల వ్యవధిలోనే నలుగు రిని అనీషా అధికారులు పట్టుకోవడం చర్చనీయమైంది. ఇటీవల ఇల్లం దు మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న బోదకురాలి జీతం చేయడానికి సిబ్బంది రూ.2వేలు లంచం తీసుకుంటుండగా అనీషా అది కారులు పట్టుకున్నారు. అదేవిధంగా పాల్వంచ ప్రభుత్వ వైద్య కలాశాలలో తాత్కాలిక కార్మికుల జీతం బిల్లులు చేయడానికి రూ.3 లక్షలు లంచం తీసుకున్న పరిపాలనాదికారి తో పాటు దిగువ శ్రేని గుమాస్తా అనీషా కు చిక్కారు.అదేవిధంగా ఇటీవల ఇల్లందు మండలం కోమరారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్,బీట్ ఆఫీసర్ అడవిలో మట్టి తొలకానికి సంబ ంధించి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పాట్టుపడ్డారు. మళ్ళీ గురువారం ఆశ్వాపురం మండల వ్యయసాయ శాఖాధికారి రైతులు పత్తి అమ్ముకునేందుకు కూపన్లు ఇవ్వడానికి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా అనీషా అధికారులు పట్టుకున్నారు.

# వృద్ధురాలి పోరుబాట

## నా స్థలాన్ని నాకు ఇప్పించండి



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఆక్రమణకు గురైన తన ఇంటి స్థలాన్ని ఇప్పించాలని మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన ఓ 85 ఏండ్ల వృద్ధురాలు మధిర తహసీల్దార్ కార్యాలయంలో అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎన్నిసార్లు గోడు వెళ్లబోసుకున్నా సమస్య తీరక పోవడంతో గురువారం ఆఫీస్ ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకొని నిరసనకు దిగింది. ఈ సందర్భంగా వృద్ధురాలు కనకపుడి కరుణమ్మ మాట్లాడుతూ తన ఇంటి స్థలాన్ని కొంతమంది వ్యక్తు లు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై తహసీల్దార్ కార్యాలయంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన సమస్యను పరిష్కరించలేదని వాపోయింది. అధికారులు తన సమస్యను పట్టించుకోవట్లేదు అని ఆరోపించింది.ఈ సమస్యను అధికారులు పరిష్కరిస్తారని నమ్మకంతో తిరిగి తిరిగి విసిగి వేసారిపోయి చేసేదేమీ లేక దీక్షకు కూర్చోవడం జరిగిందని వివరించింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని తన స్థలాన్ని తనకు ఇప్పించాలని వేడుకుంటుంది.

**వివాద స్థలంపై మధిర తాసిల్దార్ వివరణ**



దెందుకూరు వివాద స్థల విషయంలో స్థలం ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చాం డాక్యుమెంటరీ ప్రూఫులు ఇరు వర్గాల వారికి లేవు సరైన డాక్యుమెంట్ ప్రకారం ఎవరు అర్హులైతే వారికి ఆ స్థలం ఇవ్వడం జరుగుతుంది అనవసరమైన అపోహలకు పోవదని స్థలం ఆక్రమించిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది ఇచ్చిన నోటీసుకు శనివారం వరకు గడువు ఉంది గడువు తరువాత అర్హులైన వారికి వివాద స్థలం అప్పగించడం జరుగుతుంది

# విద్యుత్ తక్షణ పునరుద్ధరణకు స్పెషల్ టీం



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వైరా టౌన్ సెక్షన్ వైరా రూరల్ సెక్షన్ బోనకల్ సెక్షన్ లలో ఏర్పడే విద్యుత్ అంతరాయాలను సరిచేసి సత్వరం విద్యుత్తు పునరుద్ధరించే విధంగా ఉండేందుకు విద్యుత్ శాఖ తాత్కాలికంగా నాలుగు నెలలకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ కొరకు ప్రత్యేక ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినారు. నేటి నుండి నిరంతరం పనిచేసే ఈ స్పెషల్ టీంకి విద్యుత్ శాఖ పరమైన వస్తు సామాగ్రి వైరా సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్ కుమార్ మరియు వైరా పట్టణ ఏఈ పి సుందర్ కుమార్ వైరా రూరల్ ఏఇ వెంకట సాయి చేతుల మీదుగా అందించడం జరిగింది. రాబోయే వేసవి కాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన గాని లేదా ఏ ఇతర ఈ కారణాల వలన గాని విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తినప్పుడు ఈ స్పెషల్ టీం అందుకు సంబంధించిన లోపాలను సరిచేసి తక్షణ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే విధంగా పనిచేయనున్నారని వైరా సబ్ డివిజన్ ఏడీఈ కిరణ్ కుమార్ తెలిపారు

# గ్రామంలో..నీటి కష్టాలు...




### కంటికి కూడా కనిపించని పంచాయతీ కార్యదర్శి

### సొంత డబ్బులతో బోరు పైప్లైన్ వేసుకున్న మంగలి తండా గ్రామస్తులు

### ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలో వేసవి రాకముందే మంచినీటి కష్టాలు మొదలయ్యాయని మంగలితండ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వేసవి మొదలైతే నీటి కష్టాలు తప్పడం లేదని ఎన్నిసార్లు అధికార యంత్రంగాని మిషన్ భగీరథ అధికారులను ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేవని మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న తమ గ్రామపంచాయతీనే పట్టించుకోని అధికారులు మారుమూల ప్రాంతాల ప్రజల పరిస్థితి ఏంటని గ్రామస్తులు అధికార యంత్రంగాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏ గ్రామంలోనైనా నీటి కష్టాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం తమకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం గ్రామంలో వచ్చి చూసిన దాఖలు లేవని పంచాయతీ కార్యదర్శిని ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ తీయరని ఎప్పుడు గ్రామ పంచాయతీకి రారని ఇంకా తమ సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక గ్రామస్తులమందరం చర్చించుకోని ఇంటికి రూ 3000 ల చొప్పున వసూలు చేసి బోరు వేసుకొని పైపులైన్ తీసుకుంటున్నామని తెలిజేస్తున్నారు. కనీసం సలహాలు సూచనలు ఇవ్వడానికైనా పంచాయతీ కార్యదర్శి కంటికి కనిపించడం లేదని అలాంటప్పుడు అధికారులు ఎందుకు ఉన్నారని గ్రామస్తులు అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో పూర్తిగా పాలన స్తంభించిందని గ్రామ సర్పంచ్ లేకపోవడం వలన అధికారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని గ్రామాలలో సమస్యలపై దృష్టి సారించడంలో విఫలమవుతున్నారని అని గ్రామస్తులు అంటున్నారు. అసలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారా లేరా ఉంటే ఎక్కడ ఉన్నారు ఎక్కడ వెతికిన వారి ఆచూకి కూడా తీయడం లేదు.. కనీసం వారి ఫోన్ నెంబర్ కూడా తెలియడంలేదని గ్రామస్తులు మండల ప్రజలు ఆవేదన చెందుతూ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టిసారించి మాకు మంచినీటి కొరత లేకుండా చూడాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల ప్రజలు ఎమ్మెల్యేని జిల్లా కలెక్టర్ వేడుకుంటున్నారు.

# వనం నుండి జనంలోకి చేరిన శ్రీ రెక్కల రామక్క దేవత






### భక్తులతో కిక్కిరిసిన ఆలయం

### అమ్మవారిని దర్శించుకున్నఎమ్మెల్యేలు కోరం, పాయం,తెల్లం వెంకట్రావు, ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ పెద్దూరు గ్రామంలో కొమరం వంశీయుల ఆధ్వర్యంలో రెండేళ్లకు ఒకసారి అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ రెక్కల రామక్క జాతర కు జిల్లా నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గురువారం శ్రీ రెక్కల రామక్క అమ్మవారిని వనం నుండి గిరిజన సాంప్రదాయంలో ఆలయానికి చేర్చడంతో ముక్కులు చెల్లించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ మేరకు శ్రీ రెక్కల రామక్క అమ్మవారి జాతర ఏర్పాట్లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గత వారం రోజుల నుండి పెద్దూరు గ్రామంలోనే ఉండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీతో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.గురువారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేయగా ఆదివాసి గిరిజన సాంప్రదాయం ప్రకారం మేళతాళాల నడుమ ఆలయంలోనికి ఆహ్వానించారు. అమ్మవారి గద్దెల వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులు పాటు శ్రీ రెక్కల రామక్క జాతర జరగనుండడంతో ఆలయ ప్రాంగణంలో వివిధ దుకాణాల సముదాయాలు ఏర్పడ్డాయి. కోరిన కోర్కెలు తీర్చే కొమరం వంశీయుల ఇల వేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేసినటువంటి నిర్వహణ కమిటీని ఆలయ కమిటీని పలువురు అభినందించారు. కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించారు, జాతరలో ఎలాంటి సంఘటనలు జరగకుండా టేకులపల్లి సిఐ సురేష్ స్థానిక ఎస్సై రతీష్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, కొమరం సత్యనారాయణ, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, ఆళ్ళపల్లి మాజీ ఎంపీపి కొండ్రు మంజు భార్గవి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కొమరం రాంబాబు, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారావు, కొమరం సతీష్, కొమరం రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు, కొమరం సర్వేస్,, అక్షర సమిధ వ్యవస్థాపకులు కిషోర్ బాబు, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు నరేడ్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుతారి కృష్ణ, వగలబోయిన సతీష్, పాయం సత్యనారాయణ, చందు, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎం గా రేఖ గుప్తా ను నియమకం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్య సంఘం



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** దమ్మపేట మండల కేంద్రం లో గల వాసవి భవన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా రేఖా గుప్తా ను ఢిల్లీ ముఖ్యమంత్రి గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలఅభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సభ్యులు మాడా లక్ష్మి నారాయణ, నాగేశ్వరావు, సాయిరాం, వినోద్, రాధకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓ ఆదేశాలతో ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఈఈ



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల భవనాన్ని గురువారం ఐటిడిఏ ఈఈ చంద్రశేఖర్ సందర్శించారు. పాఠశాలలోని మూడో అంతస్తు పై పెచ్చులు ఊడి పడుతుండటంతో విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. ఇటీవల ఐటీడీఏ పిఓ రాహుల్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లోని గదుల్లో పైపెచ్చులు ఊడి పడుతున్నాయని. వర్షాకాలంలో ఇబ్బందికరంగా ఉందని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత పిఓ కు తెలియజేశారు. దీంతో పిఓ ఆదేశాల మేరకు ఈఈ చంద్రశేఖర్ డిఈ బాపనయ్య, ఏఈ సుబ్బరాజు, పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారుచేసి పిఓ కి తెలియజేస్తామన్నారు. పిఓ నుంచి నిధులు మంజూరు కాగానే పాఠశాల మరమ్మత్తులు పనులు చేపడుతామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సమస్యలను ప్రత్యేక అధికారి సునీత ఈఈ తెలియజేశారు.

# మాతృమూర్తి జ్ఞాపకార్థం విద్యాలయానికి వితరణ



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** క్రమ శిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని గ్రామీణ వైద్యురాలు కాంద్రకోట సుధారాణి అన్నారు. తన మాతృమూర్తి కాంద్రకోట వెంకట శేషమాంబ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్దం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు ఇనుప గేటును వితరణగా అందచేసారు. అనంతరం రాత్రి కొమరం భీమ్ నిలయ విద్యార్దులకు భోజనం ఏర్పాటు చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సుధారాణి విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దాయికి చేరుకోవాలని అన్నారు. క్రమ శిక్షణతో కూడిన విద్య భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని, వనవాసీ విద్యార్దులు క్రమ శిక్షణకు మారుపేరని అన్నారు. ఈ పేరును నిలబెట్టేలా పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాదించి విద్యాలయంతో పాటు తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. పరీక్షల సమయం దగ్గర పడినందున చదువుపై దృష్టిసారించాలని అన్నారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాద్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, జగదీష్, శేషమాంబ మనవడు రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# నేడే శరత్ మాక్స్ విజన్ సౌజన్యంతో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఇల్లందు సిపిఎం పార్టీ కార్యాలయంలో నేడు ఉచిత కంటే పరీక్ష శిబిరం నిర్వహించబడుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. ప్రతినెల మూడో శుక్రవారం ఇల్లెందు సిపిఎం ఆఫీసులో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడుతుందని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సమీప దృష్టి,దూరదృష్టి, తలనొప్పి, కోయకుండా,కంటి శుక్లమ్ నిర్ధారణ పరీక్షలు, బీపీ షుగర్, థైరాయిడ్ ఉన్నవారికి రెటీనా గురించి అవగాహన కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

## అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి జైలు శిక్ష




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.సాయి శ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం కూలీలైన్ కు చెందిన శారదను తన తల్లిదండ్రులు వెస్ట్ గోదావరి జిల్లా చింతలపూడి మండలం పట్టాయిగూడెం గ్రామ కాపురస్తులగు గుమ్మలపురం సురేష్ కు ఇచ్చి వివాహము జరిపించారు. వివాహ సమయం లొ రూ 2 లక్షల నగదు, కట్నముగా ఇంటి ప్లాటు, బంగారు ఆభరణాలు మొత్తం రూ 6 లక్షల విలువైనవి సమర్పించుకున్నారు. కొంతకాలం కాపురం మంచిగా చేసిన తర్వాత వారికి ఒక కుమారుడు కలిగాడు. రెండు లక్షలు అదనపు కట్నం తీసుకురావాలని వేధించేవారు. తన భర్తకు ఉద్యోగరీత్యా హైదరాబాదులో పటాన్చెరువు కు చెందిన తోషీబా ట్రాన్స్మిషన్ కంపెనీలో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తూ తనను తీసుకెళ్లాదని మద్యం త్రాగి అదనపు 2 లక్షల కట్నం తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధించేవాడు. పెద్ద మనుషుల పంచాయతీలో మంచిగా చూసుకుంటానని మళ్లీ కాపురానికి తీసుకెళ్లాడు. మళ్లీ అదే విధంగా అదనపు కట్నం తెమ్మని తను తల్లిదండ్రులు ఇంటికి పంపించారు,తన భర్త తన మామ కొత్తగూడెం వచ్చి రెండు లక్షల అదనపు కట్నం తెస్తేనే కాపురానికి రావాలి లేనిచో రావద్దని డిమాండ్ చేశారు. 2016 అక్టోబర్ 21న పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం పొట్టాయిగూడెంకు చెందిన గుమలపురం సురేష్, అతని తండ్రి కృష్ణల పై కొత్తగూడెం మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే.అంజయ్య కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశాడు. కోర్టులో నలుగురు సాక్షులను విచారించారు. తన భర్త గుమలాపురం సురేష్ కు ఆరు నెలల జైలు శిక్ష రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. తన మామ గుమ్మాలాపురం కృష్ణపై నేరము రుజువు కానందున అతనిపై కేసును కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ ను ఏపీపీఓ బి. విశ్వశాంతి నిర్వహించగా, నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి శోభన్, బి రవి లు సహకరించారు.

## బెల్గావి ఎక్స్ప్రెస్, డోర్నకల్ ప్యాసింజర్ రైళ్లను తిరిగి పునరుద్ధరించండి

### కాకతీయ ఎక్స్ప్రెస్ లో రిజర్వేషన్ బోగీలను ఏర్పాటు చేయండి

### పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడి, భద్రాచలం కు ప్రత్యేక రైళ్లు నడపాలి

### రైల్వే అధికారులును కలిసి వినతి పత్రం సమర్పించిన వై. శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో రైల్వే అభివృద్ధి పనులు పరిశీలన తదిత సమస్యల పై సమీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సౌత్ సెంట్రల్ రైల్వే అడిషనల్ డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణయ్య ను, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే అధికారులను సౌత్ సెంట్రల్ రైల్వే డి .ఆర్. యు. సి. సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యలపై వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి రైల్వే సమస్యలను వివరిస్తూ రద్దు చేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ తో పాటు కొత్తగూడెం నుండి డోర్నకల్ వెళ్లే ప్యాసింజర్ రైలు పునఃతిరిగి తక్షణమే పునరుద్ధరణ చేపించాలని కోరారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి ప్రజల సౌకర్యం కోసం కొవ్వూరు రైల్వే లైన్ తోపాటు కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడి, భద్రాచలం ప్రాంతాలకు ప్రత్యేక స్పెషల్ ట్రైన్స్ లు నడపాలని చెప్పారు.కొత్తగూడెం నుండి సికింద్రాబాద్ కు వెళ్లే కాకతీయ ఎక్స్ప్రెస్ లో జనరల్ బోగీలతో పాటు రిజర్వేషన్ బోగీలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా నత్త నడకగా సాగుతున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులును వేగంగా పూర్తి చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ అధికారులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ మేనేజర్, రైల్వే పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల మేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు









### అలరించిన ప్రదర్శన

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

### కాంప్లెక్స్ ఉత్తమ పాఠశాలగా దోసిళ్ళపల్లి ఎంపియుపిఎస్

### విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ఎంఈఓ

### విద్యార్థుల సామర్థ్యాలు వెలికి తీయడమే లక్ష్యం

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల విద్యార్థులతో ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి పివి రమణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు కరిక్యులర్, కో కరిక్యులర్, ఎక్స్ట్రా కరిక్యులర్ విభాగాల్లో వారి వారి ఉపాధ్యాయుల నేతృత్వంలో నో కాస్ట్ లో కాస్ట్ పద్ధతిలో తయారుచేసిన బోధన సామాగ్రిని బాలమేళాలో ప్రదర్శించారు. దోసిల్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థినులు గణిత విభాగంలో ప్రదర్శించిన జ్యామితి నగరం, ఇంగ్లీష్ విభాగంలో ప్రదర్శించిన సెంటెన్స్ ఫార్మేషన్, డేస్ ఆఫ్ ద వీక్, లింగాపురం పాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన గణితంలో చతుర్విధ ప్రక్రియలు, రైసుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అక్షరాల చెట్టు, పదాల పువ్వులు, ఆరోహణ అవరోహణ క్రమాలు, తదితర అంశాలతో సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించిన బోధన సామాగ్రి ఆకట్టుకున్నాయి. ప్రదర్శన అనంతరం జరిగిన సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి, బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి బీసమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి పివి రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలతో ప్రతి పాఠశాల స్థాయిలో ముందుగానే బాలమేళా నిర్వహించి అందులో ఎంపిక చేయబడిన వారితో కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను నిర్వహించామన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్నారులలో భయం పోగొట్టడమే కాకుండా వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు తమ సొంత మేధాశక్తితో వివిధ రకాల వస్తువులను తయారు చేసి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం అబినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం తనను అబ్బురపరచాయని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని అన్నారు. చిన్ననాటి నుండే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినడం అలవాటు చేసుకొని ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రమ శిక్షణతో కూడిన చదువు ఉన్నతికి తోర్పడుతుందని ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కాంప్లెక్స్ స్థాయి బాలమేళాలో ఉత్తమ పాఠశాలగా దోసిళ్ళపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేశారు.బాలమేళాకు న్యాయనిర్ణేతలుగా దేశ ధనలక్ష్మి ,తుర్రం వీరభద్రరావు,మీడియం కాంతారావు వ్యవహరించారు.అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి చిడెం హిమ గిరిబాబు, శ్యామల రామారావు, సి ఆర్ పి రామకృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్పీ హెచ్ఎస్ అనంతారం కాంప్లెక్స్‌లో ఘనంగా బాలమేళా 2025 వేడుకలు



కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ ) – మండలంలోని జడ్పీ హెచ్ఎస్ అనంతారం కాంప్లెక్స్‌లో ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరకగూడెం మండలం విద్యాశాఖ అధికారి జి మంజుల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ అనంతారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎల్ కరణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయిలోని 09 పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.పాఠశాలల వారీగా విద్యార్థులు వారి టిఎల్ఎం నమూనాలను ప్రదర్శించడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారి జి. మంజుల విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం నమూనాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ 2025 బాలమేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2025 కార్యక్రమంలో మారుమూల ప్రాంతమైన కరకగూడెం మండలం, అనంతారం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారు. విద్యార్థులు బోధన ఉపకరణాల ద్వారా విషయాన్ని చక్కగా వివరించారు. విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు విద్యార్థులను మరింతగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎఫ్ఎల్ఎన్ బాలమేళా2025 అనంతారం కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిపిఎస్ అనంతారం ఎంపికైంది. అనంతారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎం మెమొంటోతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు జె.వెంకటేశ్వర్లు, భావ్ సింగ్ ఉపాధ్యాయులు వసంతరావు, కుమారస్వామి, మోహన్ రావు, రామస్వామి, సూర్యనారాయణ, ప్రసాద్, నారాయణ, వినోద్,వినోద, వసంత, ఉమ, మౌనిక సుప్రియ, సి ఆర్ పి లు విష్ణుమూర్తి, జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రక్షణ అవగాహన సదస్సు



**కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం రీజియన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రక్షణ అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ రావు, జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ , డీజీఎంఎస్ అధికారులు ఎం ఆర్ముగం డిఎంఎస్ మెకానికల్ కమలేష్ కుమార్ వర్మ, డిడిఎంఎస్ మైనింగ్ ఎస్కే నాగులమీరా, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్, ఐఎన్‌టియూసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రక్షణ అవగాహన ప్రోగ్రాం యూనియన్ రిప్రెజెంటేషన్ చేయడం ద్వారా సి అండ్ ఎండి బలరాం సూచనతో సింగరేణి యాజమాన్యం తో డీజీఎంఎస్ సంయుక్తంగా మీటింగ్ ఏర్పాటు చేసి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ అంటే మూడవ కన్ను అని రక్షణ విషయంలో వారిది కీలకపాత్ర అని తెలియజేశారు. రక్షణకు సంబంధించి అందరూ అవగాహన పెంపొందించుకుని తద్వారా మైండ్లో ప్రతి ఒక్కరికి రక్షణకు సంబంధించిన సూచనలు తెలియజేయాలన్నారు. సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేఫ్టీ జిఎం తివారి,కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం ,మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం రీజియన్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ మైనింగ్, మెకానికల్ ,ఎలక్ట్రికల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొని మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు కొత్తగూడెం జాతీయ రహదారిలో రోడ్డుపై ఆగి ఉన్న బొగ్గు లారీని వెనక నుండి మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తి ఢీకొని మృతి చెందిన సంఘటన బుధవారము అర్ధరాత్రి జరిగింది. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ కథనం ప్రకారం...టేకులపల్లి మండలంలోని సులాన గర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి అజ్మీర బుజ్జి,శివ దంపతుల కుమారుడు అశోక్ (34) రాత్రి తన ద్విచక్రవాహనంపై టేకులపల్లి నుంచి స్వగ్రామం సులానగర్ వెళు తుండగా, టేకులపల్లి. సులానగర్ మార్గంలోని పెట్రోల్ బంక్ సమీపంలో లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద కోయగూడెం ఉపరితల గని నుంచి, బొగ్గు లోడుతో కొత్తగూడెం వైపు వెళ్తున్న టిప్పర్ రోడ్డుపై సగం వరకు నిలిపి వేసినట్లు తెలిపారు. అదే సమయంలో సులానగర్ వెళ్తున్న అశోక్ ఎదురుగా వస్తున్న వాహన లైటింగ్ తో టిప్పర్ కనిపించకపోవడం వల్ల, వెనకాల నుంచి లారీని ఢీకొట్టాడు. తీవ్రమైన గాయాలు కావడంతో అశోక్ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి

### అరెస్టుచేసి న ఆర్టిజన్ కార్మికులను,నాయకులను వెంటనే విడుదల చేయాలి

### టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల.రమేష్.



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టివిఏసి జాక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హైదరాబాదులోని విద్యుత్ సంస్థల ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌధకు వెళ్లి కష్టాలని విన్నవించు కుందామని వెళ్తున్న ఆర్టిజన్ కార్మికులను, నాయకులను రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం పోలీసులను ఉసిగొలిపి అక్రమంగా అరెస్టు చేసిందని టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల.రమేష్ అన్నారు. జెన్కో, ట్రాన్స్కో, డిస్కాం సంస్థలలో పనిచేస్తున్నటువంటి సుమారు 20వేల మంది కార్మికులు తమను రెగ్యులర్ చేయాలని, ఒకే సంస్థలో రెండు సర్వీస్ రూల్స్ ఉండవద్దని, ఏపీ స్ ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేసి తమని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్నారన్నారన్నారు. అయినప్పటికీ యాజమాన్యం కానీ విద్యుత్ శాఖ మంత్రి యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవచూపకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. గత నాలుగు నెలలుగా శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు, బస్ యాత్రలు ఏ విధంగానైతే కొనసాగించారో, అదే పద్ధతిలో తమ సమస్యలు పరిష్కరించాలని పై అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని భావించి వారికి వినతిపత్రం సమర్పించుటకు వెళ్తున్న కార్మికులను, నాయకులను గత రాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని టియూసిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, తెచ్చుకున్న తెలంగాణా లో ఇచ్చిన హామీని మరిచి గత కేసిఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 23,687 వేల మంది కార్మికులను ఆర్టిజన్ అనే పేరుతో విలీనం చేసుకొని తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ముఖ్యమైన పని ప్రదేశాలలో (కోరి ఏరియాస్) రెగ్యులర్ నియమకాలు చేపట్టాలని చట్టాలు చెబుతున్న వాటిని తుంగలోతొక్కి ఆర్టిజన్ అనే కొత్తపదం పేరుతో రెగ్యులర్ చేయకుండా నాలుగు గ్రేడ్ లుగా విలీనం చేయడం సరికాదన్నారు.ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నా రేవంత్ రెడ్డి ఎన్నికలముందు గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించకుండా గాలికొదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే మీ అందరినీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీని ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఈ సమస్యను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. మీరు ఇచ్చిన హామీని నెరవేర్చమని అడుగుతున్న కార్మికుల పట్ల, నాయకులపట్ల పోలీస్ ల జులుం సరికాదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వారి సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు.లేనిపక్షంలో ముందుముందు టివిఏసి,జాక్ ఆధ్వర్యంలో చేసే ఆందోళనలకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియూసిఐ)మద్దతుగా ఉంటుందన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టీబీజీకేఏస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** టీబీజీకేఏస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ కుసాన వీరభద్రం ఖమ్మం పట్టణంలో జరిగిన అన్నపు ప్రసన వేడుకలలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆయన ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో త్యాగరాజు, వహీద్ , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# హత్యాయత్నం కేసులో నిందితునికి కఠిన కారాగారి శిక్ష




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బత్తుల రామారావు హత్యాయత్నం కేసులో నిందితుడికి నాలుగు సంవత్సరంల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా...భద్రాచలం రాజుపేటకు చెందిన పోసారపు జాన్ రాజు గుడిమల్ల యాదగిరి వద్ద రెండు పోర్షన్లలో ఒక పోర్షన్ షాపు కొని ఐదు నెలల నుండి బట్టల షాప్ నడుపుచున్నాడు. మరో పోర్షన్లో గుడి మల్ల యాదగిరి కుటుంబం జీవిస్తున్నారు. యాదగిరి కుమారుడగు గుడిమల్ల జగదీష్ తన షాపు పెట్టినప్పటి నుండి ఫ్లోరింగ్ రాళ్లు పగలగొట్టడం గుట్కా ప్యాకెట్లు తన షాపులో వేసి న్యూసెన్స్ చేస్తుండేవాడు. చాలాసార్లు మందలించినప్పటికిని కక్ష పెంచుకొని తన ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురు పోసారపు హిందూ వర్షిత గొంతు కోయగా తన భార్య తన ఫోను చేసి చెప్పగా వెంటనే వచ్చి భద్రాచలం డాక్టర్ మోహన్ రావు హాస్పిటల్ లో చికిత్స చేయించి 2015 మే -27 న ఫిర్యాదు చేయగా అప్పటి భద్రాచలం టౌన్ అడిషనల్ ఎస్సై మహమ్మద్ లాల్ మహమ్మద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరము అంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. గుడిమళ్ల జగదీష్ పై నేరం రుజువుగా కాగా, జడ్జి నాలుగు సంవత్సరముల కఠిన కారకార శిక్ష రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ ను కారం రాజారావు నిర్వహించారు.భద్రాచలం టౌన్ సిఐ భరపాటి రమేష్ , నోడల్ ఆఫీసర్ జి.ప్రవీణ్ కుమార్,లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, బి. సి. ఎమ్. పి. సి.(కోర్టు డ్యూటీ ఆఫీసర్) వై.సుధీర్ బాబులు సహకరించారు.

# రాష్ట్రంలో మున్నూరుకాపుల ఐక్యత కొనసాగాలి



### రామవరం లో మున్నూరు కాపు ఆత్మీయ సమావేశం

### ఈ నెల 24 వ తేదీన సంఘం ఆఫీసు లో జరిగే సభను జయప్రదం చేయండి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** అన్ని రంగాల్లో మున్నూరు కాపు యువత రాణించాలని, కాపు ఐక్యతను బలపర్చాలని మున్నూరు కాపు కొత్తగూడెం పట్టణ ప్రెసిడెంట్ హనుమంతరావు, జనరల్ సెక్రెటరీ గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. రామవరం లో కొత్తగూడెం కాపుకృష్ణ ఇంటి దగ్గర జరిగిన మున్నూరు కాపుల ఆత్మీయ సమావేశం కి విచ్చేసిన వారు మున్నూరు కాపు సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. 2014 లో నిర్వహించిన సర్వే లో సుమారు 28 లక్షల జనాభా వున్న మున్నూరు కాపు జనాభా ఇప్పుడు ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో సుమారు 14 లక్ష్య లు మాత్రమే ఉన్నట్టు పేర్కొనడం మున్నూరు కాపు లను తొక్కేయ డానికి ఇది ఒక కుట్ర అని అన్నారు.ఇప్పటికీ అయినా మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని, సమాజానికి దిక్సూచిగా నిలవాలని రాజకీయంగా ఎదగాలంటే ముందుగా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కాపుల్లో ఎన్ని విభేదాలున్నా పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు వచ్చి కలిసి పనిచేయాలని కోరారు.బీసీలకు రాజకీయంలో సమన్యాయం జరగాలంటే కాపులు అందరినీ కలుపుకొని వెళ్లాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ నెల 24 వ తారీఖున ఉదయం 10 గంటలకు కొత్తగూడెం మున్నూరు కాపు సంఘం భవనం లో జరిగే సమావేశానికి అందరూ హాజరు అయ్యి మన ఐక్యత ఏంటో, మన జనాభా ఎంటో ప్రభుత్వానికి తెలియ చేయాలని కోరారు.

# జనక్ ప్రసాద్ అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**బిఎంఎస్ నేత లక్ష్మా రెడ్డి కి క్షమాపణ చెప్పాలి**

**సీఎం పి ఎఫ్ నిధులు అవినీతిపై సీబీ సిఐడి చే విచారణ చేపట్టాలి**

**రూ 35వేల కోట్ల బకాయిలను వసూలు చేయించడంలో ఐఎన్‌టియూసి విఫలం**

**ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్‌న్యూస్)–** ఐఎన్‌టియూసి నాయకులు జనక్ ప్రసాద్ అవగాహన రాహిత్యంతో అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, బీఎంఎస్ నాయకులు లక్ష్మారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మాధవ్ నాయక్ మాట్లాడుతూ సీఎం పీఎఫ్ నిధులలో రూ. 727 కోట్లను డిహెచ్ఎఫ్ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని తాము కోరుతున్నామన్నారు. మొత్తం రూ. 1390 కోట్లను సీఎం పీఎఫ్ డిహెచ్ఎఫ్ఎల్‌లో పెట్టుబడి పెట్టగా, ఆ సంస్థ దివాలా తీసుకోవడంతో రూ. 727 కోట్లు సీఎం పీఎఫ్ ఖాతాకు తిరిగి రాలేదన్నారు.ఈ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరిపి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, ఆ నిధులను సీఎం పీఎఫ్‌కు తిరిగి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని మాత్రమే కొత్త [illegible] లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారని తెలిపారు.అయితే డిహెచ్ఎఫ్ఎల్ సంస్థ యాజమాన్యం లేదా బినామీల గురించి ఎక్కడా ఆరోపించలేదని జనక్ ప్రసాద్ గమనించాలని, వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంగా మాట్లాడటం ఆయనకు తగదని పేర్కొన్నారు.లక్ష్మారెడ్డి సీఎం పీఎఫ్ బోర్డు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆ సంస్థలో జరుగుతున్న అనేక అవకతవకలను వెలికితీసి, ప్రత్యేకంగా డిహెచ్ఎఫ్ఎల్‌కు సంబంధించిన రూ. 727 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టారన్నారు.అంతేకాదు దశాబ్దాలుగా కాంగ్రెస్ హయాంలో బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ గ్యారంటీ అంటూ లేకుండా పోయిందని, లక్ష్మారెడ్డి కృషి చేసి గత సంవత్సరం వేయి రూ.తగ్గకుండా కనీస పెన్షన్ ను సాధించారన్నారు. అలాగే, సీఎం పీఎఫ్ పెన్షన్ నిధి దీర్ఘకాల సస్టైనబిలిటీ కోసం లక్ష్మారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న, నిస్వార్థంగా సేవచేస్తున్న లక్ష్మారెడ్డి గురించి మాట్లాడే ముందు నిజాలు తెలుసుకోవడం బాధ్యత అని హితవు పలికారు.డిహెచ్ఎఫ్ఎల్ కంపెనీ, కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా తదితరుల మధ్య ఏవైనా సంబంధాల విషయమై తాము ఆరోపించలేదని, కేవలం కార్మికుల కష్టార్జిత డబ్బు సీఎం పీఎఫ్ ఖాతాకు తిరిగి రావడం ఈ కుంభకోణం బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లక్ష్మారెడ్డి ఎంతో బాధ్యతతో పని చేస్తున్నారు. కార్మిక పక్షపాతిగా, 19o1 శాతం చారిత్రాత్మకమైన 11వ వేతన ఒప్పందాన్ని వారి నాయకత్వంలో సాధించగలిగరన్నారు. జనక్ ప్రసాద్ కి నిజంగా కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల చైర్మన్‌గా, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పించడంలో ఎందుకు విఫలమయ్యారు? ఈ విషయాన్ని కార్మికులకు వివరించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ ఆర్థికంగా రోజురోజుకు దిగజారుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు రూ. 35వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చూపుతోందన్నారు.ఐఎన్‌టియూసి నాయకులు కాంగ్రెస్ రాజకీయ నేతల ప్రోద్బలంతో, ఆరు ఏరియాల్లో అనేక హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేసారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా సొంతింటి పథకం, ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్, మారు పేర్లు సవరణ చేసే అంశాన్ని ఇంతవరకు అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ఈలోగా మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని ఇంతవరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, కార్మికుల కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేసారు. సింగరేణికి రూ 35 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి వసూలు చేయించడంలో ఐఎన్‌టియూసి వైఫల్యం చెందిందన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వ కబంధహస్తాల నుండి సింగరేణిని కాపాడే పని చేయాలని జనక్ ప్రసాద్ కి హితవు పలికారు.

# సింగరేణి విద్యా సంస్థలను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

**విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కై అకాడమిక్స్**

**విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడమే లక్ష్యం**

**ప్రధానమంత్రి పరీక్ష పే చర్చలో పాల్గొన్న విద్యార్థులు**

**సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రెటరీ గుండా శ్రీనివాస్**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సీఎండి ఎన్ బలరాం ఆదేశానుసారంగా సింగరేణి విద్యా సంస్థలను అత్యుత్తమ సంస్థలుగా తీర్చిదిద్దడానికి అడుగేస్తున్నామని సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ సింగరేణి విద్యా సంస్థలలో 9 పాఠశాలలు ఒక మహిళా జూనియర్, ఒక మహిళా డిగ్రీ , పీజీ , ఒక పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 7642 విద్యార్థులతో విజయవంతంగా నడిపిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కై అకాడమిక్స్, క్రీడలు అథ్లెటిక్స్ మ్యూజిక్, ఎన్ సి సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నామన్నారు.విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యని అందించాలనే ఉద్దేశంతో యోగా,మెడిటేషన్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. అధ్యాపకులు, ఆచార్యులకు ఫ్యాకల్టీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, అధ్యాపకులను వివిధ విద్యాసంస్థలకు పంపి అక్కడి మంచి పద్దతులు తెలుసుకొని మన విద్యాసంస్థల్లో ఆచరణలో పెట్టడానికి చర్యలు తీస్కుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల లో ఎన్ పి టీ ఈ ఎల్ చాప్టర్ ఎన్ పిటిఈఎల్ చాప్టర్ ను ప్రారంభించి విద్యార్థులను, అధ్యాపకులను అనేక కోర్స్ లలో నమోదు చేయించడం జరిగిందన్నారు.2024-25 సంవత్సరానికి గాను సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు ఎన్ఏఏసి అక్రిడేషన్ రావడానికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.సింగరేణి ఉమెన్స్ డిగ్రీ, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో కొత్త కోర్సులు పెట్టబోతున్నామని, పాలిటెక్నిక్ కాలేజీలో ఏఐఎంఎల్ అనే కొత్త కోర్సుని ప్రవేశపెడుతున్నారన్నారు. దీని ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు వస్తాయని యాజమాన్యం ఈ కోర్స్ ను ప్రవేశ పెట్టబోతుందన్నారు.సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ బిఏ అక్రిడేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటీ జేఈఈ నీట్, బిట్సాట్ పరీక్షలపై అవగాహన, కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెక్టార్-3 గోదావరిఖని సీబీఎస్సీ సిలబస్ ను ఈ సంవత్సరం ప్రారంభించనున్నారని తెలిపారు.పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి గైర్హాజర్ ను నివారించడం, సమయపాలన పాటించడం గురించి చెప్పడం, అలాగే వారిని మంచి శిక్షణ పద్ధతులు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ ఎలా ఇవ్వాలో చెప్పడం జరుగుతుందన్నారు.స్కూల్ విద్యార్థులకు సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్, ఎడ్యుకేషన్ టూర్ లకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు.సింగరేణి పాఠశాలల కరస్పాండెంట్లు ఎప్పటికప్పుడు స్పెషల్ ఫోకస్ పెడుతున్నారని, అధ్యాపకులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, అలాగే పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ఇస్రో స్టార్ట్ ప్రోగ్రాం లో, అలాగే సింగరేణి విద్యార్థిని, విద్యార్థులు ప్రధానమంత్రి పరీక్ష పే చర్చ అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.సింగరేణి పాఠశాలలో మొదటిసారిగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్స్ లో ,అలాగే సీఎం కప్ క్రీడలలో లో సుమారు 500 విద్యార్థులు పాల్గొనడం జరిగింది తెలిపారు.సింగరేణి విద్యా సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులు టీచర్స్ యాప్ డౌన్లోడ్ చేయడం, అదేవిధంగా ఐఐటీ ప్రవర్తక్ కెరీర్ కౌన్సెలింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థుల పరీక్షల దృష్ట్యా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టి దృష్టి పెడుతున్నామని, ఇందులో భాగంగా వారికి అల్పాహారం స్నాక్స్ అందజేస్తుస్తున్నామని తెలిపారు.పాఠశాలల ఆవరణలో భారతదేశ, ప్రపంచంలో పేరుగాంచిన శాస్త్రవేత్తల, స్వాతంత్ర సమరయోధుల ఫ్లాట్ బోర్డ్ లను పెట్టడం,అన్ని సింగరేణి పాఠశాలలో ఎన్ సిసి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల, సింగరేణి కాలరీస్ హై స్కూల్ మందమర్రి 50 వసంతాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవములు జరుపుకోబోతున్నదని తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికులు పోరాటాల ద్వారా హక్కుల సాధన

**ఏఐటియు సి కొత్తగూడెం రీజినల్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెంపుదల, పెండింగ్ సమస్యల పరిష్కారం తదితర హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవడం సాధ్యమవుతుందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. గురువారం కార్పొరేట్ లోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో గత అనేక సంవత్సరాలుగా చేసిన సమ్మెలు,పోరాటాలు,ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వేతనాలను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సింగరేణి యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదని విమర్శించారు.గత పోరాట అనుభవాలతో రాబోయే కాలంలో జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచుకోవడానికి,ఈఎస్ఐ కార్డులు సాధన కోసం, పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించుకోవడానికి ఏఐటీయూసీ పోరాటాలకు సిద్ధమవుతుందని, అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సమాయత్వం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చట్టబద్ధంగా రావలసిన వేతనాలు చెల్లింపు,సీఎంపిఎఫ్ అప్డేట్,అందరికీ సీఎంపిఎఫ్ అమలు, పేస్లిప్ లు ఇవ్వడము తదితర అంశాలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు జి రంజిత్, రాజు, చుక్కయ్య, కృష్ణమూర్తి, సుజాత, మణెమ్మ, సుశీల, వెంకటేశ్వర్లు, రాము,సాగర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కోదుమూరి సురేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు రొట్టెలు, చీరలు పంపిణీ



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ "కోదుమూరి సురేష్ "ఆధ్వర్యం లో స్వర్గీయ సూపర్ స్టార్ సినీ దర్శకులు విజయనిర్మల జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు రొట్టెలు, చీరలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ సభ్యులు వలల్ల రమణ, కూర ప్రసాద్,ఉప్పల శ్రీను, సునీల్, కొబ్బరికాయల ప్రసాద్ పాల్గొన్నారు.

# మిర్చి క్వింటా 25 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి!

### మిర్చికి బోర్డు ఏర్పాటు చేసి మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలీ

### నల్ల నల్లి వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** మిర్చి ధర రోజు రోజుకి పడిపోతున్న నేపథ్యంలో కింటా మిర్చి రూ 25 వేలు మద్దతు ధర నిర్ణయించాలని అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మార్కెట్ లేకపోవడం వల్ల మిర్చి రైతులు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని మిర్చి రైతుల సౌలభ్యం రీత్యా మార్క్ పేడ్ ద్వారా ప్రభుత్వ కొనుగోలు చేయాలని, జిల్లాలో నల్లనల్లి వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు.గురువారం కొత్తగూడెంలో మంచి కంటి భవన్లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మిర్చి సాగు కి ఎకరానికి రెండు లక్షల పైన ఖర్చు వస్తుందని నేడు మిర్చికి క్వింటా రూ 12 నుండి రూ 13 వేల కి పడిపోవటం వల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మిర్చి రైతులు అప్పుల నుంచి బయట పడాలంటే నేడు రూ 25వేలు క్వింటా ధర ప్రభుత్వ నిర్ణయిస్తే తప్ప పరిష్కారం లేదని ఆయన చెప్పారు. గతంలో రూ 26 వేలు కూడా మిర్చి క్వింటా అమ్మిందని నేడు సగానికి పడిపోవడం వల్ల రైతాంగం లబోదిబోమని మొత్తుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ ధరలు ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో మిర్చి సాగు చేసే అవకాశం లేదని దాని వలన మార్కెట్లో మిర్చి , కారం వేళ్లలో సరుకుగా మారే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 వేల ఎకరాల్లో మిర్చి సాగు అవుతుందని సాగైనా మిర్చి ని అమ్ముకోవడానికి మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం వరంగల్ లాంటి మార్కెట్లకి వెళ్ళటానికి వేలాది రూపాయలు ట్రాన్స్పోర్ట్ ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మార్క్ పేడ్ ద్వారా ప్రభుత్వమే అన్ని మండల కేంద్రాల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాంతో రైతాంగానికి అన్ని విధాల ఉపయోగ ఉంటుందని మార్కెట్ అందుబాటులోకి వస్తుందని ట్రాన్స్పోర్ట్ ఖర్చులు మిగలడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే రెండో కోత సమయంలో నల్లనల్లి జిల్లాలో విజృంభించి పంటని నష్టపరిచిందని, ముఖ్యంగా చర్ల దుమ్ముగూడెం మణుగూరు పినపాక గోదావరి చుట్టుపక్కల మండలాల్లో ఈ విధమైన సమస్య ఉందని ఆయన అన్నారు నల్ల నల్లి వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి లక్ష రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు కొక్కెర పాటి పుల్లయ్య, కన్షోద్ ధర్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, సాంబశివరావు, సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, ఊకంటి రవికుమార్, కోబల్ సత్యనారాయణ, లక్ష్మీ, నరసయ్య, తిరుపతిరావు, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు రక్షణపై అవగాహన కార్యక్రమం





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ అంతర్గత భద్రతా విభాగము వారు ఏక కాలములో మూడు రీజియన్ లలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు రక్షణ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగముగా సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ గురువారం పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రత చర్యలపై అవగాహన కల్పించుట కొరకు కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగము వారు డిజిఎంఎస్(డైరక్టరేట్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ వారి సహకారముతో కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాలలోని ఏరియా ఇంజనీర్లకు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు మరియు అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ల సేఫ్టీ ఆఫీసర్లకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు , గుర్తింపు , ప్రాతినిధ్య సంఘం నాయకులకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు జిఎం ( సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ అధ్యక్షతన ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ ఎం.ఆరుముగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ నాగుల్ మీరా, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి ) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఇటీవల చనిపోయిన వారికి 2 నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా డైరక్టర్స్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ సింగరేణి సంస్థని ప్రమాద రహిత సింగరేణి గా మార్చాలనే ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లి 3 రీజియన్ లలో ఆయా ఏరియాల ఏరియా ఇంజనీర్లకు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు, అన్ని గనుల, డిపార్ట్మెంట్ల సేఫ్టీ ఆఫీసర్లకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రతా చర్యలపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ భద్రత చర్యలలో భాగముగా ఉద్యోగులు అందరూ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ను అనుసరించి గనుల,డిపార్ట్మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత తో పాటు మన సేఫ్టీ మన భాద్యత అని మనతో పాటు మన తోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో నేర్చుకున్న అంశాలను పని ప్రదేశాలలో ప్రతి ఒక్క ఉద్యోగి పాటించే లా చర్యలను తీసుకొని, రక్షణ చర్యలలో ఉద్యోగులందరినీ భాగస్వామ్యులను చేయాలని తద్వారా సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా తీర్చి దిద్ది మన దేశములో అత్యుత్తమ సంస్థగా సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ ఎం.ఆరుమురుగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలెక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి(స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసడ్యూర్స్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకోని ప్రమాధాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాధాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగముగా కొత్తగూడెం రీజియన్ కు డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు , రామగుండం రీజియన్ కు డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ కు డైరక్టర్(పి,పి) కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ కొత్తగూడెం రీజియన్ అవగాహనా కార్యక్రమములో డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ ఎం.ఆరుమురుగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలెక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్- హైదరాబాద్ నాగుల్ మీరా, జిఎం (సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్, జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర్ రావు, ఏరియా ఇంజనీర్లు, ఏరియా సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల బ్రాంచ్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు, నాయకులు, కొత్తగూడెం రీజియన్ లోని అన్ని గనుల, డిపార్ట్మెంట్ల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### -ఈ నెల 26 న ఆలయంలో “రుద్రహోమం”

మహాశివరాత్రి” సందర్భంగా ఈనెల 26.02.2025 బుధవారం రోజున “రుద్రహోమం” ఉదయం 9.00గంఎఎల నుండి మధ్యాహ్నం 1.00 గం? వరకు, స్వామివారి కళ్యాణం ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడును. కలియుగములో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హోమం రుద్రహోమమని పురాణాల ద్వారా తెలుస్తున్నది. ఇట్టి రుద్రహోమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాను కలుగచేయును. ఈ రుద్రహోమంలో పాల్గొను భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ.1,516/లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనగలరు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడును. ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమము నిర్వహించబడును. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

# సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

**–హాజరైన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరం 5వ డివిజన్ యూపీహెచ్ కాలని లోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తి తో గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం , సమాజ మార్పు కోసం నవసమాజ నిర్మాణం కోసం విద్య , వైద్యం , పశుపోషణ , స్థిరనివాసం , తండా రాజ్యం , కులకట్టుబాట్లు , స్త్రీలను గౌరవించడం , ఇతరులకు సహాయం చేయడం , గోర్ భోలి , గోర్ దుస్తువులను కాపాడాలని , విజ్ఞానాన్ని వెతకాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భోదించాడని వారు నిర్దేచించిన మార్గంలో రాష్ట్రము లోని గోర్ బంజా రాలంతా ఐక్యమై రాబోవు తరాలకు మంచి మార్గాన్ని భవిష్యత్ ను చూ పుతూ మన కాళ్ళ పై మనం నిలబడేలా సహకారం చేయాలనీ పిలుపుని చ్చారు . ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బానోత్ కిషన్ నాయక్ ను , తెలం గాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షులు మరియు రాజకుమార్ లను అభినందిస్తు కొనియాడారు . ఈ కార్యక్రమం లో పాల్గొన్న గోర్ బంజారా మరియు బహుజన నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు .

# సేవలల్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి

**– సేవల సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్**





**ఖమ్మం సూర్య అర్బన్ న్యూస్**

ఖమ్మం అర్బన్ మండలం ఖానాపురం యుపిఎస్ కాలనీ సేవలాల్ మహారాజ్ ఆలయంలో సేవల సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . సేవలాల్ మహారాజు స్ఫూర్తి తో యువత ముందుకు నడవాలని , చెడు అలవాట్లు విడిచి మంచి మార్గంలో నడవాలని తోటి వారితో ప్రేమను రాగాలతో ఉంటూ పెద్దలను గౌరవిస్తూ యువత జీవించాలని . స్థిర నివాసం లేని బంజారాలకు తండలు ఎలా ఏర్పాటు చేసుకోవాలో సమస్యలు వస్తే ఎలా పరిష్కరించుకోవాలో దారి చూపించిన మహానీయుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రవి కిరణ్ మరియు ఆర్ఐ , నాలుగోవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు నాయక్ , తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , కొట్టే సుధాకర్ , సేవలల్ సేన జిల్లా నాయకులు రాజ్ కుమార్ , మణికంఠ , కార్పొరేటర్ జ్యోతి రెడ్డి , భారతి చంద్రయ్య , కోలేటి రాధాకృష్ణ , వినోద్ బాబు , సురేష్ , చంద్ర , అంజయ్య , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మా పొలంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం ఆపకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

**– పట్టా భూమిలో రోడ్డు నిర్మాణం**



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:–**
మండలం పరిధిలోని బాణపురం గ్రామానికి చెందిన వీరబాబు, బాబురావు అనే రైతుల భూమి నుండి తమ అనుమతి లేకుండా, పరిహారం చెల్లించకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. తమ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని పలు వురు రైతులు తహసీల్దార్ సునీత ఎల్జెబిత్ ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బాణాపురం గ్రామానికి చెందిన కర్నెబాబు, వీరబాబు సోదరులకు కమలాపురం రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూమి ఉంది. ఇటీవల కమలాపురం శివారు నుంచి వెంకటాద్రి చెరువు వరకూ పంచాయతీరాజ్ శాఖ కిలోమీటరు తారురోడ్డు మంజూరు చేసింది. వీరి పంట ధ్వంసం చేసి మరీ రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారు. దీంతో తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ కోరారు.

## మధిర విద్యుత్ శాఖ ప్రకటన

నేడు మధిర శివాలయం సబ్ స్టేషన్ అలీ నగరం ఫీడర్ పరిధిలో మరమ్మత్తులు నిర్వర్తిస్తున్నందువల్ల మడుపల్లి, అల్లినగరం, బయ్యారం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేయబడునని మధిర పట్టణ విద్యుత్ శాఖ AE S.అనిల్ కుమార్ తెలియజేస్తున్నారు.

# సేవాలాల్ అలయనిర్మాణానికి ఆర్ధిక సాయం




**కల్లూరు, ఫిబ్రవరి20(సూర్య న్యూస్):**
మండల పరిధి లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మారెమ్మ దేవాలయాలకు క్పికుల అనసూయ భర్త లేటు చిక్కుల అప్పయ్య కుమారులు చిక్కుల వెంకట రామారావు, చిక్కుల రమేష్, చిక్కుల మురళీకృష్ణ గంధం స్వరాజ లక్ష్మి ఆలయ నిర్మాణం కొరకు స్థలం కొనుటకు రెండు లక్షల పదిహేనువేల నూట పదహార్లు ఆర్ధిక సాయం చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం కోసం స్థలం కొనుటకు సహకరించినటువంటి ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు ని సంత్ శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గూగులోతు లక్ష్మీ భర్త సుక్య గ్రామ ప్రజల సమక్షంలో ఒక కుంట స్థలం ఆలయ నిర్మాణం కొరకు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు, భక్తులు తరితరులు పాల్గొనడం పాల్గొన్నారు. ఆలయాల నిర్మాణానికి సహకరించిన పెద్దలందరికీ సంత్ శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గోర్ సేన కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

# చిన్నారులు సంగీత,లాస్యలను ఆశీర్వదించిన

**–జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
చర్చి కాంపౌండ్ ఫంక్షన్ హాల్ లో నేరడ మాజీ సర్పంచ్ ఈశ్వరమ్మ కుమార్తె పల్లి బేబీ శ్రీను దంపతుల కుమార్తెలు సంగీత లాశల ఓణీల వేడుకకు హాజరైన ఖమ్మం జిల్లా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.దేవుడు చిన్నారులను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూరపల్లి రామారావు,కాంగ్రెస్ నాయకులు కన్యబోయిన గోపి,నాగర్జున,అనిల్ కుమార్,గొర్లపాటి అంజి, చిరంజీవి,ఎస్కే సుభాని, తిరుపతిరావు,శ్రీను,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర ఓబీసీ ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు నియామకం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వీరబాబు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులుగా , వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతూ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి సిటీ కాంగ్రెస్ ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు , విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు , అలాగే బి.సి.ల సంక్షేమం అభివృద్ధికై అనునిత్యం పాటుపడతానని అన్నారు . ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గె , పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఓ.బి.సి. సెల్ అధ్యక్షులు శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ పుచ్చకాయల వీరభద్రం , సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తదితర నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటానికి శక్తివంచన లేకుండా తమ వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు .